www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ, అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

**సంప్రదించాల్సి నెంబర్**

**9550100197,9490111460**

మంగళవారం 07-07- 2026
సంపుటి: 2 సంచిక: 72
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS
పేజీలు : 04
వెల: రూ.2.00
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com

# అయోధ్య విరాళాల దోపిడీ వ్యవహారం

**దేశానికి బిజెపి క్షమాపణలుచెప్పాలన్న పొన్నం**

**రాముడి పేరుతో రాజకీయం సరికాదు**

**మండిపడిన మంత్రి పొన్నం ప్రభాకర్**




**సిద్ధిపెట్,జూలై06:** 'బీజేపీ నాయకుల అవినీతిని గుర్తించి అయోధ్య ప్రజలే ఆ పార్టీ ఎంపీని ఓడించారన్నారు. ఈ విషయంలో బీజేపీ స్పందించి.. దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీరామునికి రామ జన్మభూమిలో రామ మందిర విరాళారం నిర్మాణానికి ప్రజలు ఎవరి స్థితికి తగ్గట్టు వారు విరాళాలు ఇచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. విరాళాల్లో కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపించారు. రాజకీయంగా ఎదగడానికి రాముని పేరును కమలం పార్టీ వాడుకుందని ఆరోపించారు. రాజకీయం వేరు, భక్తి వేరని మంత్రి తెలిపారు. ఈ విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా, యూపీ ముఖ్యమంత్రిదే బాధ్యత అని అన్నారు. రాముడి హుండీలోని విరాళాలను ఎత్తుకెళ్లడం దేశ ప్రజలకు అవమానకరమన్నారు. భక్తి పేరుతో, రాముని పేరుతో రాజకీయం చేసే వారి రంగును ప్రజలు గుర్తించాలని తెలిపారు. దేవుడి పేరు పై బీజేపీ స్కాం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. అయోధ్యలో రామ జన్మభూమి నిర్మాణం జరగాలనీ శిలాన్యాసం రాజీవ్ గాంధీ గారు వేశారు.. అయోధ్య ట్రస్ట్ నిర్వాహకులు ప్రధాని మోడీ, అమిత్ షా, ముఖ్యమంత్రి గారికి సన్నిహితులు వారు ఎందుకు స్పందించడం లేదన్నారు. హుండీలు కొల్లగొట్టారు.. రాముని పేరు మీద దేశ వ్యాప్తంగా వసూలు

## జీతాల ఆలస్యంపై

# సీఎం సీరియస్



**బాధ్యులైన సెక్రెటరీ, హెచ్ఓడీలకు మెమోలు ఇవ్వాలని ఆదేశం**




**హైదారాద్06:** జులై 1న సగం మంది కాంట్రాక్టు, అవుట్సో ర్సింగ్ ఉద్యోగులకు మాత్రమే జీతాలు చెల్లించ దంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఆలస్యానికి కారణమైన వివిధ శాఖల సెక్రెటరీలు, హెచ్డీలకు మెమోలు ఇవ్వాలని సీఎస్ ను ఆదేశించినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. సకాలంలో బిల్లులు సమర్పించని కార ణంగానే ఉ ద్యోగులకు జీతాలు వేయలేదని ఆర్థిక శాఖ వర్గాలు సీఎంఓకు వివరణ ఇచ్చినట్టు సమా చారం. ఆలస్యంగా బిల్లులు సమర్పించిన శాఖల వివరాలను సీఎంకు అందించినట్టు తెలిసింది.త్వరలో జరిగే సమీక్షా సమావేశంలో జీతాల చెల్లింపుపై సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉంది.

**చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం**

జీతాల చెల్లింపుల్లో ఆలస్యం జరిగిన విష యాన్ని గుర్తించిన సీఎం రేవంత్ సోమవారం కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ ఎంప్లాయీస్ అం శంపై సమీక్ష జరిపేందుకు సిద్ధమయ్యారు. కానీ ఇతర పనులు ఉండటంతో అది కాస్త వాయిదా పడింది. అంతకుముందు సీఎంఓ అధికారులతో



**శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి ఘనంగా నివాళి అర్పించిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, జూలై6:** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఘనంగా నివాళు లర్పించారు. దేశ సమైక్యత కోసం ఆయన చేసిన త్యాగం, ప్రజాసేవ పట్ల చూపిన అంకి తభావం తరతరాలకు ఆదర్శంగా నిలు స్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆయన జీవితం 'ధైర్యానికి, మాతృ భూమి పట్ల అచంచలమైన నిబద్ధతకు కాలాతీత ఉదాహరణ' అని కొనియా డారు. ప్రధాని మోదీ తన బ్లాగ్లో శ్యామా ప్రసాద్ ముఖర్జీ జీవిత విశేషాలను ప్రస్తావించారు. శ్యామా ప్రసాద్ సంపన్న కుటుంబంలో జన్మించినప్పటికీ, దేశసేవనే జీవిత లక్ష్యంగా ఎంచుకున్నారని చెప్పారు. వలస పాలన, విభజన రాజకీయాలు, సామాజిక సవాళ్ల వంటి అంశాలపై ఆయన రాజీపడకుండా పోరాడారని గుర్తు చేశారు. దేశ సమైక్యతే శ్యామా ప్రసాద్ ముఖర్జీ

# దేశభక్తి నినాదం కాదు త్యాగంలోనే కన్పిస్తోంది..

**శ్యామా ప్రసాద్ ముఖర్జీ మరణమే నిదర్శనం!**

**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**

**హైదరాబాద్06:** బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖర్జీ త్యాగం దేశభక్తుల హృదయాల్లో శాశ్వతంకొంతమంది పదవుల కోసం రాజకీయాలు చేస్తారు. రాజకీయాలను దేశసేవకు సాధనంగా చేసుకున్న మహనీయుడు ముఖర్జీ. శ్యామాప్రసాద్ ఆశయాలను తూ.చ తప్పక అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వం370 ఆర్టికల్ రద్దు, మేక్ ఇన్ ఇండియా,స్టార్టప్ ఇండియా ముఖర్జీ ఆకాంక్షలేదళారీ వ్యవస్థ లేకుండా లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న మోదీ సర్కార్.శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్.దేశం కోసం మాట్లాడినవారు ఎందరో ఉన్నారు. దేశం





# ముఖర్జీ సేవలు నిరుపమానం

**దలైలామాతో అనుబంధం గుర్తు చేసుకున్న కిషన్ రెడ్డి**
**హైడ్రా తీరుపై మరోమారు ఆగ్రహం**

**హైదరాబాద్,జూలై06:** శ్యామప్రసాద్ జయంతి, దలైలామా జన్మదినం సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు.ముఖర్జీ సేవలను ఆయన కొనియాడారు. అలాగే దలైలామా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలలని ఆకాంక్షి ంచారు. దలైలామాతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్లో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేపంత్ రెడ్డి సర్కారుకు మజ్లిస్ పార్టీ అంటే భయమా, ప్రేమా లేక రెండూ ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు. భూములు, రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో కమీషన్ల కోసం ఆరాటపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. అందుకోసం సామాన్య ప్రజల జీవనోపాధిని బలిచేస్తోందని ఆరోపించారు. అదే సమయంలో మజ్లిస్ పార్టీ అగ్రనేతల ప్రయోజనాలను కాపాడేందుకు ఈ ప్రభుత్వం ఎంత దూరమైనా వెళ్లేందుకు వెనుకాడటం లేదని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ సాగిస్తున్న పక్షపాత

2వ పేజీలో...



## ఐటీ పార్క్ నిర్మించాల్సిన

# చోట డంప్ యార్డా?

**సిద్దాపూర్ డంప్ యార్డు జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలి..**
**లేనిపక్షంలో బాధిత రైతుల పక్షాన బీఆర్ఎస్ ఉద్యమిస్తుంది.**
**-మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరిక**

**రంగారెడ్డి 07:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపూర్లో డంప్ యార్డు ఏర్పాటు నిర్ణయంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్న స్థానిక రైతులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హైదరాబాద్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. డంప్ యార్డు వల్ల తాము ఏ విధంగా నష్టపోతున్నామో వివరిస్తూ ఆయన ముందు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయానికి వ్యతిరేకంగా తమ పక్షాన పోరాడాలని, తమకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. రైతుల వినతిపై స్పందించిన మాజీ మంత్రి హరీశ్ రావు గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు.రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో 86 ఎకరాల్లో డంప్ యార్డు ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నం. 641 తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన చర్య.పచ్చని వ్యవసాయ భూముల మధ్య, జనావాసాలకు సమీపంలో డంప్ యార్డు ఏర్పాటు చేయాలనుకోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలకు నిదర్శనం. ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.సిద్దాపూర్తో పాటు చుట్టుపక్కల ఉన్న దాదాపు 20 గ్రామాలు ఈ డంప్ యార్డు వల్ల తీవ్రంగా నష్టపోతాయి. ఈ గ్రామాల ప్రజలంతా పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు.



# ఈ నెలాఖరున మంత్రివర్గ విస్తరణ !

**హైదరాబాద్ 07:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ఈ నెల 24 లేదా 25 తేదీల్లో కేబినెట్ విస్తరణ చేపట్టే అవకాశం ఉంది. ఖాళీగా ఉన్న 2 కేబినెట్ బెర్త్లను భర్తీ చేయడంతో పాటు కొందరి శాఖలనూ మార్చే అవకాశం ఉన్నట్లు చర్చ జరుగుతోంది. అయితే అధిష్ఠానం పరిశీలిస్తున్న జాబితాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే ఎం.రంగారెడ్డి ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం.



# ఏపి హైకోర్టులో ముగ్గురు అదనపు న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం

**అమరావతి,జూలై 07:** ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో అదనపు న్యాయమూర్తులుగా సునీత గంధం,ఆలపాటి గిరిధర్,పురుషోత్తమ్ కుమార్ చింతలపూడి అలియాస్ సీహెచ్ పురుషోత్తమ కుమార్ లు సోమవారం ప్రమాణం చేశారు. హైకోర్టు మొదటి కోర్టు హాల్లో అదనపు న్యాయమూర్తులుగా సునీత గంధం,ఆలపాటి గిరిధర్,పురుషోత్తమ్ కుమార్ చింతలపూడిలచే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర హైకోర్టుకు ముగ్గురు అదనపు న్యాయమూర్తుల నియామకానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదముద్ర వేయడంతో కేంద్ర న్యాయశాఖ అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఈనియామకాలతో ఏపీ హైకోర్టులో మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 29 నుంచి 32కు చేరింది. ఈకార్యక్రమంలో హైకోర్టు ఫుల్ బెంచ్ న్యాయమూర్తులు,బార్ కౌన్సిల్ ప్రతినిధులు, హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ సభ్యులు,సీనియర్ న్యాయవాదులు,న్యాయాధికారులు, రిజిస్ట్రార్లు,న్యాయశాఖ అధికారులు,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్కతుర్తి రోడ్డుకు మంత్రి పొన్నం శంకుస్థాపన

**హుస్నబాద్07:** ఎల్కతుర్తి జంక్షన్ నుండి మడిపల్లి రోడ్డు కు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేసారు. మంత్రి మాట్లాడుతూఐ ఎల్కతుర్తి జంక్షన్ నుండి మడిపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి, వైస్ చైర్మన్ జిల్లా కలెక్టర్ లకు మా స్థానిక నాయకుల తరుపున ధన్యవాదాలుని అన్నారు. ఎల్కతుర్తి జంక్షన్ నుండి మడిపల్లి రోడ్డు కు ఈరోజు శంకుస్థాపన చేసుకోవడం జరిగింది.. త్వరగా పనులు పూర్తి చేయాలి. రోడ్డు పూర్తయితే చుట్టుపక్కల భూముల ధరలు కూడా పెరుగుతాయి. ఎల్కతుర్తి లో కోర్టు వస్తుంది,సబ్ స్టేషన్ వస్తుందని అన్నారు.భవిష్యత్ లో ఎల్కతుర్తి అభివృద్ధిలో ముందు ఉంటుంది. ఎల్కతుర్తి జంక్షన్ నుండి మడిపల్లి రోడ్డు పూర్తయితే అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది. మండలంలో పెండింగ్ రోడ్డు పనులు పూర్తి చేయాలని అన్నారు.

# జీతాల ఆలస్యంపై సీఎం సీరియస్

జీతాల చెల్లింపు ఆలస్యం అంశం చర్చకు వచ్చిన సమయంలో సీఎం తీవ్రంగా స్పందించినట్టు తెలిసింది. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ప్రతినెలా ఒకటిన ఇవ్వాలి. నిధుల కొరత లేదు. అయినా ఎందుకు జీతాలు ఇవ్వలేదు' అని సీఎంప్రశ్నించగా.. నిర్ణీత సమయంలో బిల్లులు సమర్పించని కారణంగానే సగం మందికి మాత్రమే జీతాలు చెల్లించి నట్టు అధికారులు వివరణ ఇచ్చినట్టు తెలిసింది. దీనితో సీరియస్ అయిన సీఎం నిర్ణీత సమయంలో బిల్లులు సమర్పించని సెక్రెటరీలు, హెచ్ఓడీలను గుర్తించి వారికి మెమోలు ఇవ్వాలని సీఎస్ను ఆదేశించినట్టు తెలిసింది. వెంటనే రంగంలోకి దిగిన సీఎంఓ ఏశాఖ ఏరోజు శాలరీ బిల్స్ను ఆర్థిక శాఖకు సమర్పించింది? సకాలంలో ఏఏ శాఖలు సమ ర్పించలేదు? అందుకు గల కారణాలు ఏంటీ అనే అంశాలపై ఆరా తీస్తున్నట్టు తెలిసింది.

**సీరియస్ గా తీసుకోని అధికారులు**

జులై ఒకటి నుంచి రెగ్యూలర్ ఉద్యోగుల తరహాలోనే ప్రతినెలా ఒకటో తేదీన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్కు జీతాలు చెల్లించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారు

మొదటిపేజీ తరువాయి...

లను ఆదేశించారు. దీంతో జూన్ జీతాల బిల్లులను జూన్ 25లోపు తమకు పంపాలంటూ ఆర్థికశాఖ అన్ని శాఖలకు సర్క్యూలర్ జారీ చేసింది. కానీ, కొన్ని శాఖలు మాత్రమే నిర్ణీత సమయంలో జీతాలకు సంబం ధించిన బిల్లులను ఆర్థికశాఖకు పంపాయి. దీంతో దాదాపు 5 లక్షల మంది కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ లో కేవలం 2.70 లక్షల మందికి మాత్రమే ఈనెల ఒకటిన జీతాలు అందాయి.

**నిర్లక్ష్యంలో సెక్రెటరీలు, హెచ్ఓడీలు**

ప్రతినెలా ఒకటిన ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలంటే 5 రోజుల ముందుగా జీతాల బిల్లులను ఆర్థికశాఖకు పంపాలి. కానీ మెజార్టీ సెక్రెటరీలు, హె చ్ఓడీలు తమ శాఖల పరిధిలోని సంస్థలకు బిల్లులను సమర్పించే డెడ్లైన్ వివరాలను పంపలేదు. దీంతో సగం మందికి మాత్రమే జీతాలు సకాలంలో చెల్లించారు. మిగతా సగం మంది జీతాల బిల్లులను ఆర్థిక శాఖకు పంపలేదు. ఇప్పటివరకు కొన్ని శాఖలు తమ పరిధిలో పనిచేస్తోన్న ఎంప్లాయీస్ బిల్లులను ఆర్థి కశాఖకు సమర్పించలేదు.

# అయోధ్య విరాళాల దోపిడీ వ్యవహారం


చేసిన చందాలు ఎత్తుకొని పోయారు.. ఇక్కడ ప్రతి ఊర్లో అక్షింతలు పంచి ఓట్లు అడిగారు.. మీకు రామునికి వ్యతిరేకం కాదు.. మేము శ్రీరాముడి కళ్యాణంలో పాల్గొంటాం.. ఇల్లంతకుంట రామాలయంలో నేను ఎంపీగా ఉన్నప్పుడు ప్రారంభించిన భోజన కార్యక్రమం ఇప్పటికీ నడుస్తుంది.. రామాలయం పై బీజేపీ పెద్దలు స్పందించాలి... భక్తి పేరు మీద రాముని పేరు మీద రాజకీయాలు చేసే వారు మాట్లాడాలని పొన్నం అన్నారు. అక్కడ జరిగిన దానిపై పొరపాటు అని దేశ ప్రజలకు క్షమాపణలు అడగాలి.. రామ జన్మభూమి అయోధ్య ఆలయంలో సొమ్ములు దొంగిలించడంపై హిందువులు అందరికీ అవమానం.. దేవుడి పేరు మీద జరిగిన స్కాం.. దేవుడి స్కాం కి వాడుకున్న పార్టీ బీజేపీ అన్నారు. మజ్లిస్ పేరు తీయంది కిషన్ రెడ్డి బతకడు..కిషన్ రెడ్డి గెలవాలంటే మజ్లిస్ ను తిట్టాలి ఇది వారి రాజకీయాలు అంటూ విమర్శించారు. రాష్ట్రంలో ఓటరు సవరణ ప్రక్రియ జరుగుతుంది. ఓటరు సవరణ ప్రజాస్వామ్యంలో చాలా ముఖ్యమైంది.. ప్రతి ఇంటింటా ఎన్యూమరేషన్ ఫారాలు

మొదటిపేజీ తరువాయి...



చేరాయి.. బిఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ అర్హత కలిగిన ఒక ఓటు కూడా మిస్ కాకుండా చూడాలన్నారు. నేను స్వయంగా ఏడు మండలాలు ప్రత్యక్షంగా తిరిగాను..మా పార్టీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చాం.. హైదరాబాద్,సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో బతిస పై ఉప ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగింది.. ఓటరు సవరణ పక్రియ విజయవంతంగా జరగాలని అన్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడని భర్తను హతమార్చిన భార్య



**నిజామాబాద్06:** నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం న్యాల్ కల్ లో దారుణం జరిగింది. అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడని భార్య, భర్తను హతమార్చింది. గత నెల 30న భర్త ప్రశాంత్ ను భార్య సంధ్య డాబాపై నుంచి తోసేసింది. తీవ్ర గాయాలపైన ప్రశాంత్ ను బంధువులు ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రిలో టాయిలెట్ క్లీనర్ భర్త ప్రశాంత్ కు సంధ్య ఎక్కించింది. దాంతో పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ ప్రశాతం? మృతిచెందాడు. కోడలిపై అనుమానంతో మృతుడి తల్లిదండ్రులు పోలీసులకు పిర్యాదు చేసారు. దాంతో పోలీసులు తమదైన శైలిలో విచారించి కేసును చేధించారు. భార్యతోపాటు ఆమె ప్రియుడు అతని స్నేహితుడిని అరెస్టు చేసారు.

# ఫారెస్ట్ భూముల్లో టూరిజం

**అంతర్జాతీయ స్థాయిలో ఫ్యూచర్ సిటీ అటవీ భూముల అభివృద్ధి**

**పర్యాటక ప్రాంతాలుగా తారామతి బారాదరి, పురానాపూర్, దుర్గంచెరువు ప్రాంతాలు**

**గ్లోబల్ సమ్మిట్ కు సిద్ధంకావాలి**

**అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష**



**హైదారాబాద్06:**
ఫ్యూచర్ సిటీలో ఉన్న అటవీ భూములను అంతర్జా తీయ స్థాయిలో తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి అధి కారులకు సూచించారు. అర్బన్ ఫారెస్ట్ తరహాలో ఏర్పాట్లు చేయాలన్నారు. క్యూర్ పరిధిలో ఉన్న అటవీ శాఖ భూములను పర్యాటక శాఖతో కలిసి ఎకో టూరిజంగా అభివృద్ధి చేయాలని, గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలో నగరంలో మరిన్ని పార్కులను తీర్చిది ద్దాలని కోరారు. అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టుల కోసం స్పెషల్ ఆఫీసర్ ను ఏర్పాటు చేసుకుని పనులను ముమ్మరం చేయాలని తెలిపారు. సోమవారం ఎంసీఆర్ హెచ్ఆర్డి బోధి పెవిలియన్ లో పర్యాటకశా ఖపైన ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమా వేశానికి సీఎం సలహాదారు రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎంవో ముఖ్యకార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, టూరిజం సెక్రటరీ వాణిప్రసాద్, టూరిజం అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డికార్పొరేషన్ ఎండీ గౌతమి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తారామతి బారాదరిని టూరిజం ప్లేస్ గా అభివృద్ధి చేయాలని, దుర్గంచెరువును పూర్తిస్థాయి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. మంజీరా, దిల్ కుష్ గెస్ట్ హౌస్ లను ఆధునీకరించాలని, టూరిజం హబ్ డెవలప్ మెంట్ పథకం కింద వికారా బాద్ ను అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశిం చారు. వికారాబాద్ లో వీరభద్రస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని, యాదాద్రి తరహాలో టెంపుల్
కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. నగరం లోని పురానాపూల్ హెరిటేజ్ బ్రిడ్జిలను అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని, బ్రిడ్జిలపైన పర్యాటకుల కోసం ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. అవకాశం ఉంటే ట్రాఫిక్ మళ్లించి పర్యాటకులకు అవకాశం కల్పించాలని సూచించారు. డిసెంబర్ లో నిర్వహించే గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ సమ్మిట్ పై కసరత్తు ప్రారంభించాలని, శాఖల మధ్య సమన్వయం కోసం కమిటీలు ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# ముఖర్జీ సేవలు నిరుపమానం



పాలనకు హైడ్రా చర్యలే ప్రత్యక్ష ఉదాహరణ అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సామాన్య ప్రజల ఇళ్లు, నిర్మాణాల విషయంలో మాత్రం మెరుపు వేగంతో నిర్ణయాలు తీసుకుంటూ, కఠినంగా బుల్డోజర్లతో వ్యవహరిస్తున్న ప్రభుత్వం.. ఓవైసీ కుటుంబానికి చెందిన బారిష్టర్ ఫాతిమా ఓవైసీ ఎడ్యుకేషనల్ క్యాంపస్ విషయంలో మాత్రం మీనమేషాలు లెక్కిస్తోందని దుయ్యబట్టారు. సల్కం చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్, బఫర్ జోన్ను ఆక్రమించి ఈ క్యాంపస్ నిర్మించారనే ఆరోపణలపై తెలంగాణ హైకోర్టు

మొదటిపేజీ తరువాయి...

పలుమార్లు జోక్యం చేసుకుని, ప్రభుత్వ జాప్యంపై చీవాట్లు పెట్టినా సర్కారు తీరు మారలేదన్నారు. హైడ్రా, విద్యాశాఖ సహా పలు శాఖల నుంచి కోర్టు వివరాలు కోరినా, సామాన్యులపై చూపించే తొందరపాటును ఫాతిమా కాలేజీ లేజీ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చూపించడం లేదనిప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మజ్లిస్ను యావత్ ముస్లిం సమాజానికి ఏకైక ప్రతినిధిగా భావిస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని కిషన్ రెడ్డి విమర్శించారు. హైడ్రా చర్యల వల్ల ఎంతోమంది పేద ముస్లింల ఇళ్లు కూలిపోయి, వారి జీవనోపాధి దెబ్బతిన్నప్పుడు మజ్లిస్ గానీ, కాంగ్రెస్ గానీ ఒక్క మాట కూడా మాట్లాడలేదని గుర్తుచేశారు. ఒవైసీ సోదరుల సొంత ఆస్తుల విషయానికి వచ్చేసరికి మాత్రం ఈ రెండు పార్టీలు ఒకే తాటిపైకి వస్తున్నాయన్నారు. పేదల ఇళ్లపై బుల్డోజర్లతో విధ్వంసం సృష్టించి, కాంగ్రెస్- మజ్లిస్ రాజకీయ బంధం కోసం పెద్దల ఆస్తులకు నిరంతర రక్షణ కల్పించడమే ఈ ప్రభుత్వ ప్రాధాన్యతగా మారిందని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలందరికీ 'ఒకే చట్టం, ఒకే న్యాయం' అనే సూత్రాన్ని వర్తింపజేయాలని డిమాండ్

# దేశభక్తి నినాదం కాదు త్యాగంలోనే కన్పిస్తోంది..

మొదటిపేజీ తరువాయి...

కోసం ప్రాణం ఇచ్చినవారు చాలా కొద్దిమంది ఉంటారు. అందులో శ్యామా ప్రసాద్ ముఖర్జీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. దేశం కోసం బలిదానం చేసిన మహనీయుల త్యాగాన్ని మరచిపోయిన జాతి తన భవిష్యత్తును కూడా కోల్పోతుందనే విషయాన్ని గుర్తు చేశారు. శ్యామా ప్రసాద్ ఆశయాలను, ఆకాంక్షలను నరేంద్రమోదీ ఆధ్వర్యంలో నితిన్ నబిన్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ తూ.చ తప్పకుండా అమలు చేస్తోందని తెలిపారు. భారత్ కు అణ్వస్త్రాలను సమకూర్చడం, 370 ఆర్టికల్ ను రద్దు చేసి కాశ్మీర్ ను భారత్ లో అంతర్భాగం చేయడంతోపాటు మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి పథకాల అమలుతో స్వయం సమృద్ధి దేశంగా భారత్ ను తీర్చిదిద్దుతుండటమే ఇందుకు నిదర్శమని పేర్కొన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆయన చిత్రపటానికి పూలమాల



వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రభుత్వ ఫలాలను నేరుగా లబ్దిదారులకు అందిస్తున్న ప్రభుత్వం కూడా నరేంద్రమోదీదే. శ్యామా ప్రసాద్ ఆశయాలు, ఆకాంక్షలను అమలు చేయడమే ఆయనకు అందించే ఘనమైన నివాళి

# పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి...

**జిల్లా పోలీసులకు రెయిన్ కోట్స్ పంపిణీ.**

**ఎస్పీ మహేష్ బి.గితే**



**రాజన్న సిరిసిల్ల 06:** జిల్లా పోలీసు సిబ్బందికి మంజూరైన రెయిన్ కోట్స్ను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, ఐపీఎస్ సోమవారం రోజున పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....వర్షాకాలంలో విధులు నిర్వహించే పోలీసు సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని హైదరాబాదులోని డీజీపీ కార్యాలయం నుండి మంజూరు అయిన రెయిన్ కోట్స్ను పోలీస్ సిబ్బందికి అందజేయడం జరిగింది.పోలీసు సిబ్బంది సంక్షేమన్ని దృష్టిలో ఉంచుకొని విధి నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి

మొదటిపేజీ తరువాయి...



ప్రజాజీవితానికి మూల సూత్రమని ప్రధాని అన్నారు. దేశ విభజన సమయంలో పశ్చిమ బెంగాల్ భారత్ దేశంలోనే కొనసాగడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, అనంతరం జమ్మూ కశ్మీర్ సంపూర్ణ విలీనానికి కృషి చేస్తూ నిర్బంధంలోనే ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. మ్మూ కాశ్మీర్కు ప్రత్యేక హోదా కల్పించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, 35ఏలను 2019లో తమ ప్రభుత్వం బీనితిబా) అలాగే కలకత్తా రద్దు చేసిందని, అది శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు నిజమైన నివాళి అని ప్రధాని మోదీ అభివర్ణించారు (ఎనిటతిజీ విశ్వవిద్యాలయానికి అత్యంత పిన్న వయసులో వైస్ ఛాన్సలర్గా బాధ్యతలు చేపట్టిన శ్యామా ప్రసాద్.. పరిశోధన, గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. స్వతంత్ర భారత తొలి పరిశ్రమల మంత్రి అయిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దామోదర్ వ్యాలీ కార్పొరేషన్, సింద్రి ఎరువుల కర్మాగారం వంటి కీలక ప్రాజెక్టులకు పునాది వేశారని ప్రధాని గుర్తు చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంచిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**కరీంనగర్ 06:** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆయన స్వయంగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలిచేందుకే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. గన్నేరువరం మండలానికి 26వ విడతలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు రూ.18,66,500 మంజూరు కాగా, లబ్ధిదారులకు ఇప్పుడు చెక్కుల రూపంలో అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి వైద్య చికిత్స కోసం అప్పుల పాలవకుండా, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల అమలుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ ఇప్ప నరేందర్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునిల్, మాజీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, జె.మన్మోహన్ రావు,మాతంగి అనిల్,చింతల శ్రీధర్ రెడ్డి, రాజేశ్వరి, న్యాత జీవన్, మాదరి శ్రీనివాస్, మార్కం మల్లేశ్, మల్ రెడ్డి, తిరుపతి, సంగు వేణు, డి.మల్లేశం, సంతోష్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జననినాదం
మంగళవారం 07 జూలై 2026

# ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ అర్జీలపై సత్వర చర్యలు

## లాంగ్ పెండింగ్ దరఖాస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి కలెక్టర్ కె. హరిత



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 06:** ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, చట్టబద్ధంగా అర్హులైన వారికి త్వరితగతిన న్యాయం చేయాలని కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో వచ్చిన అర్జీలను శాఖల వారీగా పరిశీలించి ఆలస్యం లేకుండా పరిష్కరించాలని సూచించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు ఎం. డేవిడ్, (స్థానిక సంస్థలు), జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వెంకటులు పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. లాంగ్ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజావాణిలో ప్రధాన వినతులు వాంకిడి మండలం తేజాపూర్‌కు చెందిన నగారే శ్యాంరావు దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని కోరారు.తిర్యాణి మండలం అవలగూడకు చెందిన బుర్క వెంకటి నిలిచిపోయిన పింఛన్‌ను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.రెబ్బెన మండలం వక్కులం గ్రామానికి చెందిన శ్రీరాముల పార్వతి తమ కుటుంబ భూమి ఆక్రమణపై న్యాయం చేయాలని కోరారు.కాగజ్‌నగర్ మండలం అంకుశాపూర్‌కు చెందిన చునార్కార్ మురళీబాయి భూమి పట్టా సమస్య పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు.కాగజ్‌నగర్ మున్సిపాలిటీ రాంనగర్ (కాపువాడ)కు చెందిన శేఖ నాబోతుమ్మ కాలనీలో రహదారి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని కోరారు.తిర్యాణి మండలం భింభినిగూడకు చెందిన కొవ్వ పెద్ద రాజు తమ పట్టా భూమిలో అనుమతి లేకుండా పాఠశాల భవనం నిర్మిస్తున్నారని ఫిర్యాదు చేశారు.కాగజ్‌నగర్ మండలం గువ్వలగుండికి చెందిన గోవింద్ లాల్ తమ భూమి నష్టపోయినందుకు నష్టపరిహారం అందించాలని కోరారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతకు పెద్దపీట

## ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ

### బుసిమెట్ట(జైనూర్ ) గురుకులంలో ప్రహరీ గోడ శంకుస్థాపన





**జననినాదం,జైనూర్,సిర్పూర్(యు)జూలై 06:** జిల్లాలోని జైనూర్ మండలం బుసిమెట్టలో గిరిజన గురుకుల జూనియర్ కళాశాలకు కంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు సోమవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఈ పనులు చేపట్టినట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కళాశాలకు కంపౌండ్ వాల్ లేకపోవడంతో విద్యార్థుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమయ్యాయని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు ప్రారంభించినట్లు చెప్పారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కంపౌండ్ వాల్ నిర్మాణంతో బయటి వ్యక్తుల ప్రవేశం నియంత్రణలోకి వచ్చి విద్యార్థులకు మరింత భద్రత కలుగుతుందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్, మండల ప్రజాప్రతినిధులు, టిటిడబ్ల్యూఆర్ఈఐఎస్ సిబ్బంది , బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 06:** రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ లు, ఏ.ఈ.ఆర్.ఓ లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 25వ తేదీ నుండి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్లు వివరాలు నమోదు చేసిన పిదప తిరిగి తీసుకొని సంబంధిత బిఎల్ఓ యాప్ లో డిజిటైజేషన్ చేపట్టాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలలో ఓటర్ల వివరాల నమోదుకు వాలంటీర్లను ఉపయోగించుకొని ఓటర్లకు సహాయ పడాలని తెలిపారు. డిజిటైజేషన్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జూలై 20 వ తేదీ నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. డిజిటైజేషన్ పూర్తయిన తర్వాత పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టాలని, ఒక పోలింగ్ కేంద్రంలో 1 వేయి 200 ఓటర్లకు మించి ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా తప్పుడు సమాచారం సమర్పిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డిజిటైజేషన్ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులకు సూపర్వైజర్లు, వాలంటీర్లు సహాయం అందించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో నేటి వరకు 99 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ చేయడం జరిగిందని, 6.8 శాతం డిజిటైజేషన్ పూర్తయిందని, వచ్చే సోమవారం నాటికి 50 శాతం డిజిటైజేషన్ పూర్తి చేస్తామని, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ పకడ్బందీగా చేపడతామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు, బూత్ స్థాయి ఏజెంట్లకు కార్యాచరణ ప్రకారంగా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతం చేసేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి




**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 06:** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని 100 శాతం పూర్తి చేసి, డిజిటలైజేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు.సోమవారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా పురోగతిని వివరిస్తూ, జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. ఇప్పటివరకు డిజిటలైజేషన్ ప్రక్రియ 29 శాతం పూర్తయిందని, మిగిలిన పనులను గడువులోగా పూర్తి చేస్తామని వెల్లడించారు.ఏఎస్‌డీ జాబితాల పరిశీలన, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ కూడా పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. సరిహద్దు గ్రామాల్లో కేవలం రెండు పోలింగ్ కేంద్రాల పరిధిలో మాత్రమే సమస్యలు ఉన్నాయని, అక్కడ కూడా ఇప్పటికే 60 శాతం ఫారాల పంపిణీ పూర్తయిందని పేర్కొన్నారు. బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, రాజకీయ పార్టీల సహకారంతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్‌లో కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ ఆర్డీఓ లోకేశ్వర్ రావు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# తప్పనిసరిగా రేబిస్ టీకాలు వేయించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 06:** కుక్కలు, పిల్లలకు తప్పనిసరిగా రేబిస్ టీకాలు వేయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మంచిర్యాల పట్టణంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత రేబిస్ టీకాల కార్యక్రమానికి జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డా. యాకూబ్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ సుదమల్ల హరికృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెంపుడు జంతువుల యజమానులు తప్పనిసరిగా కుక్కలు, పిల్లలకు రేబిస్ టీకాలు వేయించాలని తెలిపారు. మనుషుల నుండి జంతువులకు, జంతువుల నుండి మనుషులకు జూనోటిక్ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, రైతులు, పశుపోషకులు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని, జంతువులకు సకాలంలో టీకాలు వేయించాలని తెలిపారు. అనారోగ్యంతో ఉన్న జంతువులను వేరుగా ఉంచడం, పాలు, మాంసాన్ని పరిశుభ్రంగా నిర్వహించడం, చనిపోయిన జంతువులను శాస్త్రీయ పద్ధతిలో పారవేయడం, అనుమానాస్పద లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే పశు వైద్యులను సంప్రదించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రేబిస్ వ్యాధి 100 శాతం నివారించ దగినదని, కుక్కలు, పిల్లలకు క్రమం తప్పకుండా రేబిస్ టీకాలు వేయించడం ద్వారా కుటుంబాలు, సమాజాన్ని సురక్షితంగా ఉంచవచ్చని తెలిపారు. ఆరోగ్యకరమైన జంతువులు – ఆరోగ్యకరమైన మనుషులు – ఆరోగ్యకరమైన సమాజం లక్ష్యంతో అందరం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా 32 పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ వేశారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డా. శాంతి రేఖ, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సోనియా, సహాయకులు గోవర్ధన్, గోపాలమిత్ర వేణు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీతి అయోగ్ లక్ష్యాల సాధనపై దృష్టి

## ఆకాంక్షిత జిల్లా,తిర్యాని బ్లాక్ పనులపై సమీక్షా



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 06:** నీతి అయోగ్ కింద ఆకాంక్షిత జిల్లా, ఆకాంక్షిత తిర్యాని బ్లాక్‌కు నిర్దేశించిన సూచికల్లో మెరుగైన పురోగతి సాధించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, కాకజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు.గర్భిణులు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి నెల వైద్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన చికిత్సలు అందించాలని సూచించారు. క్షయవ్యాధి బాధితులను గుర్తించి పోషకాహార కిట్లు అందించడం ద్వారా పూర్తి స్థాయిలో కోలుకునేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.తక్కువ బరువుతో జన్మించిన శిశువులకు ప్రత్యేక వైద్య సేవలు అందించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో శ్యామ్ మామ్ కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించి బరువు, ఎత్తు తక్కువగా ఉన్న పిల్లలు, ఎదుగుదల లోపం ఉన్న చిన్నారులకు పోషకాహారం అందించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు శాస్త్రీయ సలహాలు అందించాలని, పశువులకు నిర్ణీత గడువులోపు టీకాలు వేయించాలని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణ సదుపాయాలు కల్పించి ఆర్థికంగా బలోపేతం చేయాలని, మారుమూల గ్రామాల్లో రహదారులు, తాగునీరు, ఇంటర్నెట్ వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.సమావేశంలో వివిధ శాఖల అధికారులు, నీతి అయోగ్ జిల్లా సమన్వయకర్త బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ విధుల్లో నిర్లక్ష్యం.. ఆరుగురు వీఏఓల సస్పెన్షన్

## బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించని వారిపై కఠిన చర్యలు

## డీఆర్‌డీఓ బి. దాత్తరావు



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 06:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో నిర్లక్ష్యం ప్రదర్శించిన ఆరుగురు గ్రామ సంస్థల వీఏఓలను తక్షణమే సస్పెండ్ చేసినట్లు డిఆర్డీఓ బి. దాత్తరావు తెలిపారు. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి గ్రామీణ అభివృద్ధి శాఖకు చెందిన వీఏఓలు, సీసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రతి గ్రామంలో బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించాలని ఆయన ఆదేశించారు.జిల్లాలోని అన్ని గ్రామాల్లో బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే, ఓటరు వివరాల పరిశీలన, సవరణలు, కొత్త ఓటర్ల నమోదు వంటి కార్యక్రమాల్లో గ్రామీణ అభివృద్ధి శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, సకాలంలో పూర్తి చేయడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు.ఎస్ఐఆర్ విధుల్లో అలసత్వం లేదా నిర్లక్ష్యం ప్రదర్శించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించిన దాత్తరావు, ఈ నేపథ్యంలో కాగజ్‌నగర్ మండలంలోని గ్రామ సంస్థల్లో పనిచేస్తున్న ఆరుగురు వీఏఓలను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. విచారణ పూర్తయ్యే వరకు వారి సస్పెన్షన్ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు.సస్పెండ్ అయిన వీఏఓలు వంజరి గ్రామానికి చెందిన ముర్రడి రాజేశ్వర్, మోసం గ్రామానికి చెందిన బిక్కుమై దేవన్, కోయగూడ కు చెందిన పోతు బీములు, గిరి, అంకుసాపూర్ కు చెందిన సోగాల శ్రీనివాస్, గొంది కు చెందిన అలకం అత్రం కు సస్పెన్షన్ ఉత్తర్వుల ప్రతులను కలెక్టర్, ప్రాజెక్టు డైరెక్టర్ (డీఆర్‌డీఓ)తో పాటు సంబంధిత అధికారులకు పంపించినట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి తెలిపారు.

# సుర్దాపూర్‌లో ఉద్రిక్తత

### పోడు భూముల వద్ద రైతుల ఆందోళన
### అటవీశాఖ--పోలీసులతో తోపులాట..
### మహిళకు స్వల్ప గాయాలు





**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి జూలై 06:** జిల్లాలోని కెరమెరి మండలం సుర్దాపూర్--దనోరా గ్రామాల మధ్య ఉన్న పోడు భూముల వివాదం సోమవారం ఉద్రిక్తతకు దారితీసింది. పోడు భూములను స్వాధీనం చేసుకునేందుకు అటవీశాఖ చేపట్టిన చర్యలను వ్యతిరేకిస్తూ రైతులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో అటవీశాఖ సిబ్బంది, పోలీసులు, రైతుల మధ్య తోపులాట చోటుచేసుకోగా ఓ మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. దేవుడుపల్లి బీట్ పరిధిలోని సుమారు 150 హెక్టార్ల అటవీ భూమిని సుర్దాపూర్ గ్రామానికి చెందిన సుమారు 60 మంది గిరిజనేతర రైతులు కొన్నేళ్లుగా సాగు చేస్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అయితే ఈ భూములు అటవీ భూములేనని పేర్కొంటున్న అటవీశాఖ, ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి రైతులు పొలాల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటోంది.గత నెల రోజులుగా పోలీసులు బందోబస్తు మధ్య అటవీశాఖ అధికారులు పోడు భూముల వద్ద నిఘా ఏర్పాటు చేశారు. ప్రధాన రహదారికి ఇరువైపులా జేసీబీలతో ట్రెంచ్‌లు తవ్వి, పొలాలకు వెళ్లే మార్గాలను మూసివేశారు. దీంతో రైతులు సాగు పనులు చేపట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సోమవారం పెద్ద సంఖ్యలో రైతులు తమ పొలాల వద్దకు చేరుకుని నిరసన చేపట్టారు. మహిళా రైతులు పొలాల్లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు, అటవీశాఖ సిబ్బంది అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. ఈ ఘటనలో ఓ మహిళ చేతికి స్వల్ప గాయమైంది.



అనంతరం మరింత మంది రైతులు అక్కడికి చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు అదనపు బలగాలను మోహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములేనంటున్న రైతులుతాము దశాబ్దాలుగా సాగు చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న భూములను అటవీశాఖ బలవంతంగా స్వాధీనం చేసుకుంటోందని రైతులు ఆరోపించారు. భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోబోమని స్పష్టం చేశారు.అక్రమ సాగును ఉపేక్షించం: అటవీశాఖఘటనపై రేంజ్ అధికారి మజారుద్దీన్ స్పందిస్తూ, దేవుడుపల్లి బీట్ పరిధిలోని సుమారు 150 హెక్టార్ల అటవీ భూమిని గిరిజనేతరులు అక్రమంగా సాగు చేస్తున్నారని తెలిపారు. కొంతమంది మహారాష్ట్ర నుంచి వచ్చి కూడా సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. అటవీ భూములను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామని, పై అధికారుల ఆదేశాల మేరకు ట్రెంచ్‌ల తవ్వకాలు చేపట్టి అక్రమ సాగును అడ్డుకుంటున్నామని చెప్పారు. అటవీ భూముల్లో పోడు వ్యవసాయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు.ప్రస్తుతం సుర్దాపూర్ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తుతో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 06:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. హాజీపూర్ మండలం నమ్నూర్ గ్రామపంచాయతీ చందనాపూర్ గ్రామవాసులు తమ గ్రామంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో 136 రేషన్ కార్డులు ఉన్నాయని, స్థానికంగా రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం రామారావుపేట గ్రామానికి చెందిన కడియాల పద్మ తనకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొనుటలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆలస్యం జరిగిందని, ఇప్పుడు ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతి అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నెన్నెల మండలం గంగారం గ్రామానికి చెందిన పాగిడి శోభ తాను ఏ ఎన్ ఎం, ఇంటర్, ఎం పి హెచ్ డబ్ల్యు అర్హత కలిగి ఉన్నానని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన కొలిపాక శ్రీనివాస్ తాము నివసిస్తున్న ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి టౌన్షిప్ ప్రాంతానికి చెందిన బాసపోయిన రవీంద్ర కుమార్ తాను మంచిర్యాల జిల్లాలోని గరిమెళ్ళ గ్రామంలో కొనుగోలు చేసిన భూమికి ముటేషన్ ద్వారా పట్టా జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం చందారం గ్రామానికి చెందిన రాచర్ల సంతోష్ తన తండ్రి పేరిట గ్రామ శివారులో భూమి ఉందని, ఆయన మరణించారని, ఇదే అదనుగా కొందరు భూమిని అక్రమంగా ఆక్రమించి పట్టా చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తెలంగాణ లైబ్రరీ సైన్స్ విద్యార్థులు - నిరుద్యోగుల సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులలో జిల్లా కేంద్ర గ్రంథాలయం, శాఖా గ్రంథాలయాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో లైబ్రరీ అండ్ పోస్టులను ప్రత్యక్ష పద్ధతిన డి ఎస్ సి ద్వారా భర్తీ చేయాలని కోరారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలలో సమస్యలు పరిష్కరించడంతో పాటు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించాలని దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 79 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా

### భగీరథ కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్






**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 06:** మిషన్ భగీరథ కాంట్రాక్టు, తాత్కాలిక కార్మికులకు గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ప్రతి నెల మొదటి తేదీనే వేతనాలు ఇవ్వాలని కోరింది.కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ నేతృత్వంలోని బృందం ఈరోజు జిల్లా అదనపు కలెక్టర్ యువరాజు మర్మాట్‌కు వినతి పత్రం అందజేశారు.
ఆసిఫాబాద్ సెగ్మెంట్‌లో పనిచేస్తున్న కార్మికులకు నిర్మాణ సంస్థలు వేతనాలు చెల్లించడంలో జాప్యం చేస్తున్నాయని ఆరోపించారు. వేతనాలు అందక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కుటుంబాలు పోషించుకోలేని పరిస్థితి వచ్చిందని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం అని బోగే ఉపేందర్ హెచ్చరించారు.సంఘం ప్రధాన డిమాండ్లు:

1. పెండింగ్ మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి
2. ప్రతి నెల మొదటి తేదీన వేతనం ఇవ్వాలి
3. 26 రోజుల పని, 8 గంటల విధానం అమలు చేయాలి 4. ముఖ్యమంత్రి ప్రకటించిన కనీస వేతనాలు వర్తింపజేయాలి
5. ప్రమాద బీమా, పదవీ విరమణ లబ్ధి, వైద్య సౌకర్యాలు కల్పించాలి 6. ఉద్యోగ భద్రత, సీనియారిటీ ప్రకారం పదోన్నతులు ఇవ్వాలి7. 20 శాతం బోనస్ లేదా ఒక నెల జీతం ఇవ్వాలి
8. వారాంతపు సెలవులు, జాతీయ పండుగ సెలవులు మంజూరు చేయాలి.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆత్మకూరి చిరంజీవి, అధ్యక్షుడు చాపిడి బాలేష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎస్.కె. జంషద్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె. షకీర్ పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధుల విడుదలపై కరీంనగర్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**కరీంనగర్ 06:** రైతు భరోసా నిధుల విడుదల సందర్భంగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో 16వ డివిజన్ పరిధిలోని మల్కాపూర్, లక్ష్మీపూర్ గ్రామాల్లో రైతులతో కలిసి పాలాభిషేకం నిర్వహించి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. రైతులకు ఏడాదికి రూ.12 వేల పెట్టుబడి సాయం అందించడం స్వాగతించదగ్గ నిర్ణయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కాంతాల జగన్ రెడ్డి, వరాల నర్సింగ్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, మిరియాల శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాశిపాక శంకరయ్య, తేజ, సందీప్, పెంట శేఖర్ తదితరులు, రైతులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండగట్టు ఆంజనేయ ఆలయంలో నిర్వహించిన జ్యేష్ఠాబిషేక పూజలు



**చొప్పదండి06:** జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని మాల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో జ్యేష్ఠ మాసాన్ని సందర్భంగా సోమవారం జ్యేష్ఠాభిషేక మహోత్సవ పూజలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంజనేయ స్వామివారిని ప్రత్యేకంగా ఆకర్షనీయంగా అలంకరించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో పూజా ద్రవ్యాలతో పంచామృతాభిషేకం, ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించారు. అనంతరం 108 కలశాలతో విశేష పూజలు నిర్వహించి స్వామివారికి మహాభిషేకం చేశారు. ఈ పూజా కార్యక్రమం తిలకించేందుకు తెలంగాణ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆంజనేయ స్వామివారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఎస్. అంజనారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

## బూరుగుపల్లి గ్రామానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి06:** తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల జీవితాల్లో ప్రభుత్వం వెలుగులు నింపుతోందని చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర ప్రజా కార్యాలయంలో సోమవారం కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే డా మేడిపల్లి సత్యం అందజేశారు. బూరుగుపల్లి గ్రామానికి చెందిన అన్నాల్దాస్ లలిత,విలసాగర్ లక్ష్మీ,దూలం కవిత,జోగుల సత్తవ్వ,గడ్డం నవీన,పైడ్ల మల్లమ్మ పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్టు తెలిపారు. రానున్న రోజుల్లో మరో 2000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించి ఇండ్లు లేని వారికి కేటాయిస్తామని పేర్కొన్నారు.చొప్పదండి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నిరుపేదల కోసం ఒక్కటంటే ఒక్కటి కూడా కట్టించలేదని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో నాటి కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు రాని నిరుపేదలు ఆందోళన చెందవద్దని, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో రామ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్, స్థానిక సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్,బిర్ల ఆనందం, సాగి అజయ్ రావు, దూల వీరేశం,అత్తాపురం తిరుపతి, రాచమల్ల భాస్కర్, కాంగ్రెస్ నాయకులు కడారి కనుకయ్య, రెండ్ల రాజిరెడ్డి, గుండ వేణి తిరుపతి, ఆరే రాజశేఖర్, వేముల అంజి, బైరి శెట్టి సంపత్, దాతు అంజి, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కప్ప కెమ్ తిప్పలు వచ్చే వానదేవుడో వానదేవుడో



**కౌతాళం 06:** కప్ప కప్ప శరవన్న డోన్ డోన్ శరవన్న కప్పా కేమ్ తిప్పలు వచ్చే వాన దేవుడో వాన దేవుడా అంటూ గ్రామాల్లో యువకులు వరణుడు కోసం విధి విధిల్లో ఇంటి ఇంటికి వెళ్లి పూజలు చేస్తున్నారు. ఆలా చేయటం ద్వారా వర్షాలు బాగా పడుతాయి అని అపార నమ్మకం... వానలు లేక ఎండి పోతున్న పంటలు చూసి అన్నదాతలకు కష్టాలు ఎదురయ్యాయి.. వేసిన విత్తనాలు మొలకత్త గా నానా ఇబ్బందులు గురవుతున్నారు.. చినుకులు రాలేవు చింత తీరదు ఏడాది అన్నదాతలకు కష్టాలు వెంటాడుతున్నాయి భూమిని నమ్ముకున్న రైతులు అప్పులు చేసి పంట సాగు కోసం పెట్టుబడులు పెట్టి వర్షం కోసం ఆకాశం వైపు చూసే పరిస్థితిలు నెలకొన్నాయి. పంట పొలాల్లో విత్తనాలు వేసి నెల రోజులవుతున్న వర్షం జాడ కనిపించకపోవడంతో రైతు ఆశలు నీరుగారిస్తున్నాయి. రోజు ఆకాశం లో మేఘాలు కమ్ముకొస్తున్న అయినా చినుకులు రాలక రైతన్నలు చింత తిరడం లేదు. లక్ష్మి నగర్ యువకులు వర్షం కోసం చేస్తున్న పూజలు ఫలించాలని భగవంతుడు కోరుకుందాం

## పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ బెయిల్ పిటిషన్పై ముగిసిన వాదనలు

### తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు



**హైదరాబాద్06:** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కొడుకు, పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ బెయిల్ పిటిషన్పై హైకోర్టు లో వాదనలు ముగిసాయి. కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. నిందితుడు బండి భగీరథ్ తండ్రి కేంద్రమంత్రి కాబట్టి కేసుపై ప్రభావం చూపుతుంది. బండి భగీరథ్ జైల్లో ఉన్నప్పుడే కేసు ఇన్వెస్టిగేషన్ పారదర్శకంగా జరుగుతుంది.. బెయిల్పై బయటకు వస్తే సాక్షులు స్టేట్మెంట్ ఇవ్వడానికి నిరాకరించే అవకాశం ఉంది దర్యాప్తు దశలో ఉన్నప్పుడు బెయిల్ ఇవ్వొద్దని బాధితురాలి తరుపు లాయర్ వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు ముగిసాయి.నిందితుడు బండి భగీరథ్కు బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశముందని పేట్ బషీరాబాద్ పోలీసులు కౌంటర్ వేసారు.

## వర్షం కోసం గాడిదలకు పెళ్లి



వర్షాలు కురవకపోవడంతో కర్ణాటకలోని బెళగావి జిల్లా మూడలగి తాలూకా మున్యాళ గ్రామస్తులు గాడిదలకు వివాహం జరిపించారు.మగ గాడిదకు కాంతేశ్ అని, ఆడ గాడిదకు కస్తూరి అని నామకరణం చేసి శాస్త్రోక్తంగా వివాహం జరిపించారు. పెళ్లికి విచ్చేసిన వారికి విందు భోజనం ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని, ఇలాంటి పరిస్థితిలో ఆనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం గాడిదలకు వివాహం జరిపించామన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460